

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

కరీంనగర్ : fb.com/vaartha

PUBLISHED FROM KARIMNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

3-11-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 273, పేజీలు : 8+16 వెల : 6.50




ఆటలో

బంగ్లాదేశ్‌పై భారత్ గెలుపు

# ఓటుకు రెడీ

## 298 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు




మునుగోడులో నేటి ఉదయం 7 గం॥ నుంచి సా.6గం॥ వరకు పోలింగ్.. 2. 41 లక్షల మంది ఓటర్లు..

**5వేల మంది పోలీసులతో పాటు 15 కంపెనీల కేంద్ర బలగాలు సిద్ధం**

### ఇప్పటిదాకా అందిన ఫిర్యాదులు 500

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్2:** మునుగోడులో పోలింగ్ నిర్వహణకు రంగం సిద్ధమైంది. 48 గంటల ముందే ప్రచార పర్వం ముగియగా, అసలుసిసలైన పోలింగ్ ప్రకియకు రంగం సిద్ధమైంది. ఓటరు మహాశయుని చేతిలోని పాశు పతాస్త్రం, అత్యంత విలువైన ఓటుహక్కుతో తీర్పును నిక్షిప్తంచేసే సమయం ఆసన్నమైంది. గురువారం (నవంబర్ 3న) మునుగోడు నియోజవర్గ ప్రజలు ఓటింగ్‌లో పాల్గొననున్నారు. పోలింగ్ నిర్వహణకు ఎన్నికల సంఘం విస్తృత ఏర్పాట్లు చేసింది. ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది. నియోజకవర్గంలో మొత్తం 298 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఉపఎన్నిక బరిలో47 మంది అభ్యర్థులు నిలిచారు. నోటా కలిపి ఒక్కో ఈవీఎంలో మూడు బ్యాలెట్ యూనిట్లు అవసరం. ఇందుకోసం 1192 బ్యాలెట్ యూనిట్లను సిద్ధం చేశారు. కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్లను 596 చొప్పున అందుబాటులో ఉంచారు. పోలింగ్ కేంద్రాల వారీగా ఉండే అవసరాలతో పాటు 10 శాతం అదనంగా సిద్ధం చేసి ఉంచారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్,ముగ్గురు ఆఫీసర్లు ఉంటారని ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ తెలిపారు. 5వేల పోలీసు సిబ్బందితో పాటు 15 కంపెనీల కేంద్ర బలగాలు విధుల్లో ఉంటారని తెలిపారు. కాగా, అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర బలగాలు ఉండేలా ప్రణాళిక సిద్ధం చేసినట్లు చెప్పారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో బూత్ స్థాయి అధికారులు, మెడికల్ బృందాలు ఉంటాయని అన్నారు. ప్రత్యేక యాప్ ద్వారా ప్రతి గంటకూ నేరుగా పోలింగ్ కేంద్రం

≫2



పోలింగ్ ఏర్పాట్లలో బుధవారం ఎన్నికల సిబ్బంది



బుధవారం హైదరాబాద్‌లో పోతురాజులతో రాహుల్‌గాంధీ

# ధరణి పోర్టల్‌లో తొలిపేరు కెసిఆర్!

**మోడీ తన మిత్రులకు, కెసిఆర్ తన బంధువులకు దోచిపెడుతున్నారు**

**కేంద్రానికి పూర్తిగా సహకరిస్తున్న కెసిఆర్**

**దేశప్రజలందరిని కాపాడేందుకే జోడోయాత్ర: రాహుల్**

**పటాన్‌చెరు / రామచంద్రాపురం, నవంబర్ 2, ప్రభాతవార్త:** దేశాన్ని ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ దోచుకుంటున్నారని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా బుధవారం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం రామచంద్రాపురం పరిధిలోని బీహెచ్‌ఈఎల్ నుండి ముత్తంగి వరకు రాహుల్ గాంధీ పాదయాత్ర నిర్వహించారు. పటాన్ చెరు సమీపంలోని ముత్తంగి జంక్షన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ నరేంద్ర మోడీ నోట్ల రద్దు, జీఎస్టీ పేరుతో ప్రజల నడ్డి విరుస్తున్నారని విరుచుకుపడ్డారు. సామాన్య ప్రజలు వారి బతుకులు భారంగా జీవిస్తున్నారని, భారత్ జోడో యాత్ర సందర్భంగా యువతతో తాను మాట్లాడినప్పుడు వారి యొక్క జీవన విధానాన్ని తెలుసుకున్నామని చెప్పారు. పెద్ద చదువులు చదివిన సరైన ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్నామని, ఇది సరైన పద్ధతి కాదు అని విమర్శించారు. దేశంలో బీజేపీ విద్వేషాన్ని సృష్టిస్తోందని, ప్రజల్ని భయాందోళనలకు గురిచేసి దేశాన్ని

≫2

5లో

# పేద, మధ్యతరగతి సొంతిళ్ల కోసం రూ.700 కోట్ల రాయితీలు: ప్రధాని మోడీ



# జార్ఖండ్ సిఎంకు ఇడి నోటీసులు

**రాంచీ, నవంబరు 2:** జార్ఖండ్ సిఎం హేమంత్ సోరెన్‌కు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) నోటీసులు జారీచేసింది. అక్రమ మైనింగ్ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో రాంచీలోని కార్యాలయం ముందు నవంబరు 3 గురువారం విచారణకు హాజరుకావాలని ఇడి ఆదేశించింది. కాగా ఈ కేసులో ఇప్పటికే సోరెన్ సన్నిహితుడు పంకజ్ మిశ్రాతో మరో ఇద్దరుని ఇడి అరెస్ట్ చేసింది. అక్రమ మైనింగ్‌కు సంబంధించి పంకజ్‌పై మార్చిలో మనీలాండరింగ్ కేసునమోదు చేశారు. అనంతరం గత జులై 8న రాష్ట్ర వ్యాప్తంగా18 ప్రాంతాల్లో దాడుల్లు

≫2

# కౌరవ పక్షంలో ఉంటూ ధర్మవచనాలా?



బిజెపి నేత ఈటల వ్యాఖ్యలపై మంత్రి జగదీశ్‌రెడ్డి కౌంటర్

మెజారిటీ రాదనే గుండాలతో దాడి: ఈటల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్2:** బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. ఈటల రాజేందర్ కౌరవుల పక్కన ఉండి ధర్మ యుద్ధం గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ధర్మం,భాషపై మాట్లాడి సానుభూతి పొందలేరన్నారు. ముఖ్యమంత్రిపై బిజెపి నాయకులు వాడే భాషను ప్రజలు గమనిస్తున్నారన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టేందుకు రెండుళ్లుగా ఈటల ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బుధవారం తెలంగాణ భవన్‌లో ఆయన ఎంపీ లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ బండ ప్రకాశ్, దాసోజు శ్రవణ్,లింగంపల్లి కిషన్‌రావులతో కలిసి మీడియాతో మాట్లాడారు. పరివేలి గ్రామంలో బిజెపికి మెజారిటీ రాదని స్పష్టంగా తేలడంతో.... హైదరాబాద్ నుంచి వచ్చిన గూండాలు టిఆర్ఎస్ కార్యకర్తలపై దాడి చేశారని మంత్రి ధ్వజమెత్తారు. గతంలో బెంగాల్‌లో కూఆ ఇలాగే దాడులు చేస్తే బిజెపికి ఎదురుదెబ్బ తగిలిందన్నారు. హింసను కెసిఆర్ ఎప్పుడూ ఇష్టపడరని,శాంతియుత వాతావరణ ఉంటేనే అభివృద్ధి సాధ్యమని సిఎం నమ్ముతారన్నారు. ఎనిమిదేళ్ల కెసిఆర్ పాలనలో ఎప్పుడూ రాజకీయ ఘర్షణలు జరగలేదన్నారు. దాడులు చేయడం, మనుషులను మాయం చేసి, సాక్షులు కనిపించకుడా చేసే పార్టీ బిజెపి అని జగదీశ్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఏ క్షణంలో మాయమైపోతామోనని బిజెపిలో పెద్ద నాయకులే భయపడుతున్నారన్నారు. కేంద్ర సంస్థలను అడ్డు పెట్టి తనను మనుగోడు వెళ్లకుండా అడ్డుకున్నప్పటికీ... సానుభూతి కోసం ప్రయత్నించలేదన్నారు. జనం లేక బిజెపి నేతలు సభలు రద్దు చేసుకున్నారన్నారు. ఐటీ దాడులకు ఎవరు పురిగొల్పుతున్నారో ప్రజలు గమనిస్తున్నారని, రాష్ట్ర పోలీసులు బిజెపి నేతల ఇళ్లలో సోదాలు చేయడం లేదని మంత్రి అన్నారు. పార్టీని నడపలేక పారిపోయిన రాహుల్‌గాంధీ.. ఏహోదాలో పాదయాత్ర చేస్తున్నారని

≫2



ఎరువులపై

**రూ.51,875 కోట్ల**

# సబ్సిడీ

**కేంద్ర కేబినెట్ ఆమోదం**

**న్యూఢిల్లీ, నవంబరు 2:** భాస్వరం ఎరువులు పొటాష్ ఎరువులపై కొత్తపోషక ఆధారిత రేట్లను ప్రభుత్వం బుధవారం ఆమోదించింది. 2022:23 ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థంలో లేదా రబీసీజన్‌లో ఫాస్ఫేటిక్ పొటాష్ పిఅండ్‌కె ఎరువులకోసం రైతులకు రూ.51,875 కోట్ల సబ్సిడీ ఇస్తుంది. అందుకు సంబంధించిన ప్రతిపాదనలకు ప్రభుత్వం బుధవారం ఆమోదం తెలిపింది. రబీసీజన్‌లోని పిఅండ్‌కె ఎరువులకు పోషకాల ఆధారిత సబ్సిడీ రేట్లను ప్రధానమంత్రి మోడీ అధ్యక్షతన

≫2

# గ్లోబల్ ఇన్వెస్టర్లకు రెడ్‌కార్పెట్

**కర్ణాటక ఇన్వెస్టర్ల సదస్సులో ప్రధానిమోడీ**



**బెంగళూరు, నవంబరు 2:** ప్రపంచ స్థాయి ఇన్వెస్టర్లు రెడ్‌టేపిజంలోబంధీ కాకుండా ప్రస్తుతంకర్ణాటక ప్రభుత్వం రెడ్‌కార్పెట్ వేస్తోందని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. రక్షణరంగం, డ్రోన్లు, అంతరిక్షం, జియోస్పేస్ విభాగాల్లో ప్రైవేటు పెట్టుబడులకు భారత్‌లో అపారమైన అవకాశాలున్నాయని ఆయన చెప్పారు. బుధవారం బెంగళూరులోప్రారంబించిన గ్లోబల్ ఇన్వెస్టర్ల మీట్‌లో విదేశీ ప్రతినిధులకు మోడీ భారత్‌లోని పెట్టుబడుల అవకాశాలను వివరించారు. సమావేశాన్ని వర్చువల్‌గా ప్రారంభించినమ మోడీ మాట్లాడుతూ మా ఇన్వెస్టర్లను రెడ్‌టేపిజంనుంచి విముక్తిచేసామని, వారికి రెడ్‌కార్పెట్ అవకాశాలను అందించామని చెప్పారు. సంక్లిష్టమైన చట్టాలనురూపొందించేబదులు మేం వాటిని హేతుబద్ధచేసామని పెద్దసంఖ్యలోచట్టసభల సభ్యులు,పరిశ్రమల ప్రముఖులు, సాంకేతిక నిపుణులు సమిష్టిగా కలిసి పెట్టుబడులకు అనుకూల వాతావరణం పెంపొందించామని చెప్పారు. ప్రపంచస్థాయిలో ఇన్వెస్టర్లు, ఆర్థిక నిపుణులు భారత్‌ను ఒక ప్రకాశవంతమైన ప్రదేశంగాచూస్తున్నారని, ప్రపంచం మొత్తం సంక్షోభంగురించి మాట్లాడుతుంటే భారతీయ ఆర్థికవ్యవస్థ మరింతపటిష్టం అయ్యేందుకు మేం ప్రాథమిక అంశాలపై నిరంతరం కృషిచేస్తున్నట్లు మోడీ తెలిపారు. సుమారు ఐదువేలమందికిపైగాప్రతినిదులు ఇన్వెస్టర్లసదస్సుకు హాజరవుతున్నారు. ఫ్రాన్స్,జర్మనీ,నెదర్లాండ్స్, దక్షిణకొరియా, జపాన్,ఆస్ట్రేలియా దేశాల ప్రతినిధులు ఎక్కువసంఖ్యలో వస్తున్నారు. జెఎస్‌డబ్ల్యుస్టీల్‌ఛైర్మన్ సజ్జన్‌జిందాల్‌మాట్లాడుతూ కర్ణాటకతో తమ కుటుంబానికి మంచి అనుబంధం ఉందని, రాష్ట్రంలో పెట్టుబడులకు అత్యంత అనుకూలంగా ఉందని తెలిపారు. కర్ణాటకలో తమ గ్రూప్ ఇప్పటివరకూ లక్షకోట్లు పెట్టుబడులుపెట్టిందని వచ్చే ఐదేళ్లలో అంతేమొత్తం పెట్టుబడులు పెడతామని ఆయన చెప్పారు. ఆదానిసెజ్ సిఇఒ కరణ్ ఆదాని మాట్లాడుతూ రానున్న ఏడేళ్లలో ఆదానిగ్రూప్‌కంపెనీలు కర్ణాటకలో లక్షకోట్లపెట్టుబడులుపెట్టనున్నాయన్నారు. విప్రో ఛైర్మన్ రిషద్‌ప్రేమ్‌జీ మాట్లాడుతూ దేశం కోసం ఐటి పరిశ్రమను అభివృద్ధిచేయడంలో కర్ణాటక విజయవంతం అయిందని, దేశంలోని ఐటి ఎగుమతులు దాని చమురుదిగుమతుల విలువలను మించిపోయాయయని కితాబునిచ్చారు.



టాస్క్‌ఫోర్స్‌కు పట్టుబడ్డ హవాలా నగదు

# హైదరాబాద్‌లో రూ. 1.27 కోట్ల హవాలా నగదు జప్తు

**హైదరాబాద్, నవంబర్ 2, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో హవాలా నగదు రవాణా ఆగడం లేదు. మునుగోడు ఎన్నికల వేళ నగరంలోని అనేకచోట్ల హవాలా నగదు తరలిస్తున్న పలువురు పట్టుబడగా మంగళవారం రాత్రి లిబర్టి చౌరస్తా మరోసారి భారీ నగదు పట్టుబడింది. మొత్తం కోటీ 27 లక్షల రూపాయలు దొరికిపోగా ఈ సందర్భం గా ముగ్గురు వ్యక్తులను


≫2

# ప్రైవేటు స్కూల్ బస్సుల్లో నిఘానేత్రం

వచ్చే ఏడాది నుంచి అమలు

విద్యా సంవత్సరం ప్రారంభం కంటే ముందే మార్గదర్శకాలు

పాఠశాలల్లోని సిసి కెమెరాలపై నిరంతర పర్యవేక్షణ



**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేటు స్కూల్స్‌పై పాఠశాల విద్య శాఖ ఇకపై నిరంతర పర్యవేక్షణ చేపట్టేనుంది. ప్రైవేటు స్కూల్స్ ప్రాంగణంలో ఏర్పాటు చేయాల్సిన సీసీ కెమెరాలను ఇకపై నిరంతరం పర్యవేక్షించేలా అధికారులు చర్యలు తీసుకోనున్నారు. అలాగే వచ్చే విద్యా సంవత్సరం 2023-24 నుంచి ప్రైవేటు స్కూల్స్ నిర్వహిస్తున్న స్కూల్ బస్సుల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోనున్నారు. ఇలాంటి చర్యలు తీసుకోవడంతో ప్రైవేటు స్కూల్స్‌లో ఏమీ జరుగుతుందో అధికారులు తెలుసుకో గలుగుతారు. అలాగే బాలికలపై ఇతర సిబ్బందిపై లైగింకవేధింపులతోపాటు.. ఇతరచర్యలను కూడా గమనించడానికి వీలవుతుందని అధికారులు భావిస్తున్నారు. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను 2023-24 విద్యా సంవత్సరం ప్రారంభం కంటే ముందే పాఠశాల విద్యా శాఖ నుంచి జారీ కానున్నాయి. గత నెల 18న బంజారాహిల్స్‌లోని ఒక ప్రైవేటు స్కూల్స్‌లో ప్రిన్సిపాల్ కారు డ్రైవర్ ఎల్‌కేజీ విద్యార్థినిని లైగింక వేధింపులకు గురి చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటన అనంతరం పాఠశాలకు గుర్తింపును రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం.. తరువాత విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అభ్యర్థన మేరకు ఈ ఏడాదికి సంబంధిత పాఠశాలకు తాత్కాలిక గుర్తింపును ప్రభుత్వం మంజూరు చేసింది. ఇటువంటి ఘటనలు ఇకపై పునరావృతం కాకుండా ఉండటం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. అందులోభాగంగానే ప్రతి పాఠశాల ప్రాంగణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్న నిబంధనను ఇకపై అధికారులు తప్పకుండా నిరంతరం పర్యవేక్షణ చేయనున్నారు. అలాగే ప్రైవేటు స్కూల్స్‌కి ఉన్న స్కూల్ బస్సుల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. వీటి ద్వారా స్కూల్ బస్సుల్లో పిల్లలపై ఎవరు ఏమీ చేస్తున్నారో తెలుసుకోవడానికి వీలవుతుందని పోలీసులు భావిస్తున్నారు. రాష్ట్రంలో సుమారు 11వేల వరకు ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. వాటిలో సుమారు 30 లక్షల నుంచి 32 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేటు స్కూల్స్‌లో 90 శాతం స్కూల్స్‌కి స్కూల్ బస్సులు ఉన్నాయి. ప్రతి ఏడాది కూడా విద్యాసంవత్సరం ప్రారంభం సమయంలో స్కూల్ బస్సుల ఫిట్‌నెస్‌ను రవాణా శాఖ అధికారులు పరిశీలిస్తారు. అలా పరిశీలించిన సమయంలోనే ప్రతి బస్సుకు కూడా సీసీకెమెరాలను ఏర్పాటును కూడా విద్యాశాఖ అధికారులు

≫2

# 'ధరణి'కి రెండేళ్లు

## 26 లక్షలకు పైగా లావాదేవీలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్2:** దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో ప్రారంభించిన ధరణి పోర్టల్‌లో రిజిస్ట్రేషన్లు ప్రారంభమై నవంబర్ 2వ తేదీకి విజయవంతంగా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుందని రాష్ట్ర ప్రభుత్వం బుధవారంనాడు ఓ ప్రకటనలో తెలిపింది. ధరణి అనేది రెవెన్యూ పరిపాలనలో సురక్షితమైన,అవాంతరాలు లేని,ట్యాంపర్ ప్రూఫ్,విచక్షణ లేని సేవలను అందించే వినూత్నమైన అత్యాధునిక సిటిజెన్ ఫ్రెండ్లీ ఆన్‌లైన్ పోర్టల్, భూమి సంబంధిత లావాదేవీలకు ధరణి వన్-స్టాప్ పరిష్కారాన్ని అందిస్తుందని తెలిపింది.

≫2

# గురునానక్ కళాశాలలో దారుణం

# ఒంటికి నిప్పంటించుకొని ఆత్మహత్యకు యత్నించిన విద్యార్థి

● విద్యార్థి పరిస్థితి విషమం ● పొంతన లేని సమాధానాలు చెబుతున్న కళాశాల యాజమాన్యం
● విద్యా సంఘాలు,కళాశాల యజమాన్యం మధ్య తోపులాట



కళాశాల ఎదుట ధర్నాకు దిగిన విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థి సంఘాల నాయకులను సెక్యూరిటి గార్డు గల్లాపట్టి కొడుతున్న దృశ్యం. విద్యార్థి ఆత్మహత్యకు యత్నించిన స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

**రంగారెడ్డిజిల్లా, నవంబరు 2, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని గురునానక్ ఇంజనీరింగ్ కళాశాలలో దారుణం చోటు చేసుకుంది. బుధవారం ఓ విదార్యర్థి ఒంటికి నిప్పంటించుకొని ఆత్యహత్య యత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటనకు సంబందించి వివరాలు ఇలా ఉన్నాయి. గురునానక్ యూనివర్సిటిలో సిఎస్‌సి మూడవ సంవత్సరం చదువుతున్న వంశీ పటేల్(23) అనే విద్యార్థి వంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నాడు. విద్యార్థిని కళాశాల యజమాన్యం హుటాహుటిన సమి పంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడినుండి నగరంలోని మరో ప్రైవేటు ఆసు పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పలు విద్యాసంఘాల నాయకులు కళాశాల ఎదుట విద్యార్థికి తగిన న్యాయం చేయాలని ధర్నాకు దిగారు. దీంతో కళాశాల యజమాన్యానికి విద్యాసంఘాల నాయకుల మధ్య ఘర్షణ నెలకొంది. కళాశాల యజమాన్యం విద్యా సంఘాల నాయకులను ప్రైవేటు బౌన్సర్‌లతో, సెక్యూరిటి గార్డులతో కొట్టించారు. ఈ ఘర్షణలో పలువురు విద్యా సంఘాల నాయకులకు గాయాలయ్యాయి. వెంటనే పోలీసులు కలుగజేసుకొని నాయకులను శాంతిప చేశారు. కాగ కళాశాల యజమాన్యం పొతన లేని సమాదానం చెబుతూ ఉదయం సెల్ ఫోన్ పేలి పక్కనే ఉన్న సానిటైజర్ ఒంటిమిద పడి నిప్పంటుకుందని చెప్పారు. సాయంత్రం సానిటైజర్ పోసుకొని ఆ విద్యార్థి నిప్పంటిచుకున్నాడని చెప్పారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

**విద్యార్థి ఆత్మహత్యాయత్నానికి పర్యవేక్షణలోపం,యజమాన్య నిర్లక్ష్యమే కారణం: టిఎస్‌టిసిఇప రాష్ట్ర అధ్యక్షులు అయినేని సంతోష్**

గురునానక్ ఇంజనీరింగ్ కళాశాలలో యజమాన్యానికి ఫీజులపై ఉన్న శ్రద్ధ విద్యార్థులపై లేదని టిఎస్‌టిసిఇప రాష్ట్ర అధ్యక్షులు అయినేని సంతోష్‌మండిపడ్డారు. ఈ ఘటనలో విద్యార్థి అత్మహత్యాయత్నానికి యజమాన్యంనిర్లక్ష్యం, పర్యావేక్షణలోపమే కారణమని అన్నారు. విద్యార్థి నిప్పంటిం చుకున్నప్పుడు సిసిటీవీలు పనిచేయడంలేదని, విద్యార్థి సెల్ ఫోన్ పేలిందని, శానిటైజర్ పోసుకోని నిప్పంటించున్నాడని రకరకాల సమాధానాలు చెప్పడం పలు అనుమానాలకు దారితీస్తుందని అన్నారు. విద్యార్థిపరిస్థితి చూస్తేపెట్రొల్ పోసుకొని నిప్పంటించుకున్నట్లు కనిపిస్తుందన్నారు. సిసి టీవి ఫుటేజ్ బయటికి వస్తే వాస్తవం బయటికి వస్తుందని ఆయన అన్నారు.

# ఐరాస వాతవరణ సదస్సుకు ఎంపి ఉత్తమ్

**నవంబరు 7 నుంచి 10వ తేదీ వరకు సదస్సు, ఇండియా నుంచి ముగ్గురు ఎంపిలు**

**హైదరాబాద్, నవంబరు 2 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో పాటు మరో ఇద్దరు ఎంపిలతో కలిసి ఐక్యరాజ్యసమితి క్లైమేట్ సమ్మిత్‌లో సమ్మిట్(సిఒపి-27) లో దక్షిణాసియా పార్లమెంటరీ రౌండ్ టేబుల్‌లో భారత పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహించనున్నారు. పార్లమెంటు, యుఎస్‌ఏఐడి, షర్మ్ ఎల్ షేక్, ఈజిప్టు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సదస్సు నవంబరు 7వ తేది నుంచి 10వ తేది వరకు జరగనుంది. ఇంధన భద్రత, వాతావరణ మార్పుల పరిష్కారానికి ద్వైపాక్షిక ఒప్పందాలను అతీతంగా దక్షిణాసియాలో ప్రాంతీత ఇంధన సహకారాన్ని ఏవిధంగా పెంపొందించుకోవచ్చునే దానిపై సంయుక్తంగా చర్చిండమే ఈ సమావేశం ఉద్దేశమని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇది కొన్ని నెలల క్రితం ఆన్‌లైన్‌లో నిర్వహించిన మొదటి దక్షిణాసియా పార్లమెంటేరియన్ల సమావేశానికి కొనసాగింపుగా జరగనుందని వివరించారు.

ఈ సమావేశంలో పాల్గొనేవారు వచ్చే యేడాది దక్షిణాసిగా ఇంధన సహ కారంపై ప్రాంతీయ పార్లమెంటరీ ఫోరంను ప్రారంభించే సమావేశానిక ఇన్‌పుట్‌లు ఇవ్వాలని భావిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల కాలంలో వాతావ రణంలో భారీ మార్పులు చోటు చేసకుంటున్నందున ఈ సమావేశానికి ప్రాధాన్యత సంతరిచుకుందన్నారు. దేశంలోని అనేక ప్రాంతాల్లో రుత పవణాల పొడగింపు, అధిక వర్షపాతం భారీ వరదలకు దారి తీసిందని వివరించారు. అదేవిధంగా వడగాలులు చలి తీవ్రత, వర్షపాతం, కరువు వంటి కాలానుగుణ పరిస్థితుల తీవ్రత భారతదేశంలోని మానవ జీవితాలపై మాత్రమే కాకుండా మొత్తంఆర్థిక వ్యవస్థపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందన్నారు. బంగ్లాదేశ్, భూటాన్, భారత్, నేపాల్, శ్రీలంక దేశాల నుంచి కనీసం ఇద్దరు పార్లమెంటేరియన్లు ఈ సమావేశంలో పాల్గొనేందుకు ఆహ్వానించినట్లు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వాతావరణమార్పుల కారణంగా ప్రస్తుతం ఎదుర్కొంటున్న, భవిష్యత్తులో సంబవించేసమస్యలకు పరిష్కారాలను అందించే సిఫార్సులు, సూచనలతో ఐక్యరాజ్య సమితి వాతావరణ సదస్సు ముందుకు వస్తుందన్నారు.

# కొత్త డిజిపి నియామకం కోసం సర్కారు కసరత్తులు

**రేసులో రవి గుప్తా, అంజనీకుమార్, ఆనంద్, కేంద్రానికి పంపే ఐదుగురి జాబితాలో వీరితో పాటు రాజీవ్ రతన్, జితేందర్‌ల పేర్లు ఖరారు**

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు శాఖకు నూతన డిజిపిగా ఎవరిని నియమించాలనే దానిపై సర్కారు కసరత్తులు మొదలుపెట్టింది. ప్రస్తుత డిజిపి ముదిరెడ్డి మహేందర్ రెడ్డి వచ్చే డిసెంబర్ 31వ తేదీన పదవీ విరమణ చేయనుండగా అదే రోజున కొత్త డిజిపి బాధ్యతలు స్వీకరించాల్సి వుంది. డిజిపి రేసులో సీని యారిటీతో పాటు రెండేళ్లకు పైగా సర్వీసు కలిగిన అధికారులైన పోలీసు శాఖ టెక్నికల్ డైరక్టర్, హోం శాఖ ఇంఛార్జి కార్యదర్శి 1990 బ్యాచ్ ఐపిఎస్ అధికారి రవిగుప్తా ముందు వరుసలో వున్నారు. ఆయన తరు వాత ఇదే బ్యాచ్‌కు చెందిన ఎసిబి డిజి అంజనీ కుమార్ వుండగా దీని తరువాత 1991 బ్యాచ్ అధికారి సిటీ కొత్వాల్ సి.వి ఆనంద్ వున్నారు. ఈ ముగ్గురు అధికా రులకు రెండేళ్లకు పైగా సర్వీసు వుండడం గమనార్హం. ఇదే సమయంలో డిజిపి ఎంపిక విషయంలో కేంద్రానికి రాష్ట్రం పంపే ఐ దుగురి జాబితాలో ఈ ముగ్గురితో పాటు 1991 బ్యాచ్ తెలంగాణ కేడర్‌లో సీనియర్‌గా వున్న పోలీసు ఆర్గనైజేషన్స్ విభాగం డిజి రాజీవ్ రతన్, 1992 బ్యాచ్ అధికారి శాంతి భద్రతల విభాగం అదనపు డిజి జితేందర్‌ల పేర్లు వున్నాయి. నిబంధనల ప్రకారం డిజిపి ఎంపికకు ముందు సీనియారిటీ, రెండేళ్ల సర్వీసు కలిగిన ఐదుగురు అ ధికారుల పేర్లను రాష్ట్రం కేంద్రానికి పంపాల్సి వుంది. ఇందులో సీనియారిటీ, సమర్థత కలిగిన ముగ్గురిని కేంద్రం ఎంపిక చేసి, రాష్ట్రానికి పంపుతుంది. ఈ ముగ్గురిలో ఒకరిని డిజిపిగా రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసుకునే వీలుంటుంది. అయితే డిజిపి ఎంపిక విషయంలో కసరత్తులు మొదలు పెట్టిన సర్కారు కేంద్రానికి పంపాల్సిన ఐ దుగురి పేర్ల జాబితాను పంపిందా? లేదా? అనే విషయం తెలియరావడం లేదు. వచ్చే ఏడాది అంటే 2023 జనవరి ఒకటవ తేదీ నుంచి రాష్ట్ర పోలీసు శాఖకు కొత్త బాస్ రానున్నారు. ప్రస్తుత డిజిపి మహేందర్ రెడ్డి 2017 నవంబర్ నెలలో ఆ పదవిలో నియమితులై ఐదేళ్ల పాటు వున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక మొదటి డిజిపి అనురాగ్ శర్మ కాగా మహేందర్ రెడ్డి ద్వితీయ డిజిపి. అనురాగ్ శర్మ మూడేళ్లకు పైగా పనిచేయగా మహేందర్ రెడ్డి ఐదేళ్ల పాటు పనిచేశారు. పదవీ విరమణ నాటికి ఐదేళ్ల ఒక నెల డిజిపిగా వున్న అధికారిగా రికార్డుల్లో కెక్కుతారు. ఉమ్మ డి ఎపిలో రెండు వేల దశకంలో హెచ్‌జె దొర ఐదేళ్లకు పైగా డిజిపిగా పనిచేసి రికార్డు సృష్టించగా ఆ తరువాత డిజిపి పోస్టులో అంతకాలం పనిచేసింది మహేందర్ రె డ్డి కావడం గమనార్హం. ఇక ప్రస్తుత విషయానికి వస్తే నూతన డిజిపిగా ఎవరిని నియమించాలనేది రాష్ట్రం ఇష్టాయిష్టాలపై ఆధారపడి వున్నా ఇందులో కేంద్రం పాత్ర కూ డా వుండడం విశేషం. అయితే కొన్నేళ్లుగా అనేక రాష్ట్రాలు కేంద్రాన్ని కాదని తమకు నచ్చిన వారిని ఇంఛార్జి డిజిపిగా నియమించుకుంటూ ఆ తరువాత వీలునుబట్టి కేంద్రం నుంచి అనుమతులు పొందుతున్నాయి. రాష్ట్ర మొదటి డిజిపి అనురాగ్ శర్మ విషయంలో ఇలాగే జరిగింది. ప్రస్తుతం డిజిపి నియామకం విషయంలో సీనిచర్లుగా వున్న వారిలో 1990బ్యాచ్ అధికారి రవి గుప్తా ముందు వరుసలో వున్నారు. ఆయనకు 2025 డిసెంబర్ వరకు సర్వీసు వుంది. ఆయన తరువాత ఇదే బ్యాచ్ అధి కారి ఎపికి కేటాయించబడి తెలంగాణలో కొనసాగుతున్న ఎసిబి డిజిఅంజనీకుమార్ ద్వితీయ స్థానంలో వున్నారు. అంజనీకుమార్‌కు నాలుగేళ్ల సర్వీసు వుంది. వీరిద్ద రి తరువాత సీనియారిటీలో 1991బ్యాచ్ అధికారి తెలం గాణ కేడర్‌లో సీనియర్ అయిన ఆర్గనైజేషన్స్ అదనపు డిజి రాజీవ్ రతన్ వున్నారు. రాజీవ్ రతన్‌కు రెండేళ్ల సర్వీసు వుంది. దీని తరువాత 1991 బ్యాచ్‌కు చెందిన సిటీ కొత్వాల్ సి.వి ఆనంద్ వున్నారు. ఆనంద్‌కు ఆరేళ్ల సర్వీసు వుంది. వీరందరి తరువాత రెండేళ్లకు పైగా స ర్వీసు కలిగిన సీనియర్ అధికారి 1992 బ్యాచ్ అధికారి శాంతి భద్ర తల విభా గం అదనపు డిజి జితేందర్ వున్నారు. ఇదే సమయంలో వీరందరికన్నా సీనియర్‌గా 1989 బ్యాచ్ అధికారి ప్రింటింగ్ అండ్ స్టేషనరీ విభాగం కమిషనర్ ఉమేష్ షరాఫ్ వున్నా ఆయనకు వచ్చే ఏడాది జూన్ వరకే సర్వీసు వుంది. దీంతో పాటు 1990 బ్యాచ్ అ ధికారి సిఐడి చీఫ్‌గా వున్న గోవింద్ సింగ్ ఈ నెలాఖరున పదవీ విరమణ చేయనున్నారు. ప్రస్తుత డిజిపి మహేందర్‌రెడ్డి 1986 బ్యాచ్ అధికారి కాగా ఆయన బ్యాచ్‌కు చెందిన అధికారులందరు రాష్ట్రం లో పదవీ విరమణ చేశారు. 1987, 1988 బ్యాచ్‌ల అధికారులు కూడా రాష్ట్రంలో పదవీ విరమణ చేశారు. 1989 బ్యాచ్ నుండి ఉమేష్ షరాఫ్ సీనియర్‌గా వున్నా ఆయనకు ఏడు ఏడు నెలల సర్వీసు మాత్రమే వుంది. దీని తరువాత 1990,1991 బ్యాచ్‌ల అధికారుల నుంచి సర్కారు ఒకరిని డిజిపిగా ఎంపిక చేయాల్సి వుంది.

**రేసులో ముగ్గురు, డిజిపి పదవి ఎవరిని వరించేనో?**

ఇదిలావుండగా కొత్త డిజిపి రేసులో టెక్నికల్ విభాగం డైరక్టర్, హోం శాఖ ఇంఛార్జి డిజి రవి గుప్తాతో పాటు ఎసిబి డిజి అంజనీ కుమార్, సిటీ కొత్వాల్ ఆనంద్ పేర్లు ముందు వరుసలో వున్నాయి. ఇందులో రవి గుప్తా గతంలో నగర అదనపు కమిషనర్ (శాంతి భద్రతలు)గా పనిచేశారు. నిజాయితీతో పాటు సమర్థుడైన అధికా రిగా ఆయనకు పేరుంది. తెలంగాణ ఏర్పడిన తరువాత ఆయనకు ఇంతవరకు పెద్ద పోస్టు ఏదీ వరించలేదు. రవి గుప్తా తరువాత అంజనీ కుమార్ కూడా డిజిపి రేసు లో వున్నారు. ఆయన ఇంతకు ముందు సిటీ అదనపు కమి షనర్ (శాంతి భద్రతలు)తో పాటు కమిషనర్‌గా కూడా పనిచేసి ప్రస్తుతం ఎసిబి డిజిగా వున్నారు. ఆయన కూడా సమర్థుడైన, నిజాయితీగా వుండే అధికారిగా పేరొందారు. వీరి తరువాత సిటీ కొత్వాల్ ఆనంద్ కూడా డిజిపి పదవికి పోటీ పడుతున్నారు. ఆయన గతంలో సి టీ అదనపు పోలీసు కమిషనర్ (ట్రాఫిక్)గా పనిచేసి ఏడాదిగా కొత్వాలగా వున్నారు. అంతకు ముందు సైబరా బాద్ కొత్వాల్‌గా, పౌర సరఫరాల విభాగం కమిషనర్‌గా నూ ఆయన పనిచేశారు. ఈ ముగ్గురి నుంచే ఒకరిని సర్కారు డిజిపిగా ఎంపిక చేసే వీలుందని సమాచారం. మొదట ఇంఛార్జి డిజిపిగా ఎంపిక చేసి ఆ తరువాత కేం ద్రానికి ఐదుగురి పేర్లు పంపి అందులో ఇంఛార్జి డిజిగా నియమించిన అధికారి పేరుండేలా చూసుకుని, చివరగా అదే అధికారిని పూర్తి స్థాయి డిజిపిగా నియమించే వీ లుంది. ఈ ముగ్గురు అధికారులపై సర్కారుకు మంచి గురి వుండడం చెప్పుకోదగ్గ అంశం. అయితే ఇందులో ఎవరిని ఎంపిక చేయానే దానిపై సర్కారు ఆలోచన ఎలా వుంటుందో? చూడాల్సి వుంది. గతంలో అనురాగ్ శర్మ స్థానంలో మహేం దర్ రెడ్డిని డిజిపిగా ఎంపిక చేసే సమయంలో దళిత ట్రంప్ కార్డు, వాట్సాప్ హంగామా సోషల్‌మీడియాలో హోరెత్తించాయి. ఇది సర్కారుకు చికాకు తెప్పించి ఈ వ్యవహారం నడిపిన సీనియర్ ఐపి ఎస్ అధికారికి సర్కారు అక్షింతలు వేయ దంతోపాటు వెర్రి వేషాలు వేయొద్దని వార్నింగ్‌ఇచ్చింది. ఈ నేపథ్యం లో ఈసారి ఇలాంటి హంగామాలు వుండక పోవచ్చని తెలుస్తోంది.

# ఎస్ఐ, కానిస్టేబుళ్ల పోస్టుల పార్ట్ 2 కోసం 40 వేల మంది దరఖాస్తు

**హైదరాబాద్, నవంబర్ 2, ప్రభాతవార్త:** తెలంగాణ పోలీసు శాఖ చేబట్టిన ఎస్ఐ, కానిస్టేబుళ్ల భర్తీ అర్హత పరీక్షలో విజయం సాధించిన అభ్యర్థులు పార్ట్ 2 కోసం ఇప్పటి వరకు 40 వేల మంది వరకు దరఖాస్తు చేసుకున్నారని పోలీసు నియామక మండలి ఛైర్మన్ శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేహదారుడ్య, క్రీడాంశాలకు సంబంధించిన ఈ పరీక్షల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో 30 వేల మంది పురుష అభ్యర్థులు కాగా మిగతా వారు మహిళలని ఆయన వెల్లడించారు. అక్టోబర్ 27వ తేదీ నుంచి మొదలైన పార్ట్ 2 దరఖాస్తుల స్వీకరణ నవంబర్ పదవ తేదీ రాత్రి పది గంటల వరకు వుంటుందని ఆయన తెలిపారు. చివరి సమయంలో అభ్యర్థులు పార్ట్ 2 దరఖాస్తులను నింపేందుక ఇబ్బందులు పడకుండా ముందుగానే దరఖాస్తు చేయాలని ఆయన సూచించారు. కాగా అర్హత పరీక్షల్లో విజయం సాధించ ని కొందరు ఫలితాలను మరోసారి పరీక్షించాలని కోరుతున్నారని ఆయన తెలిపారు. అర్హత పరీక్షలకు సంబంధించిన ఫలితాలపై ఎవరికీ ఎలాంటి అనుమానం అక్కర్లేద ని, నిపుణుల తో పాటు అనుభవజ్ఞులు ఇందులో పాల్గొన్నారని ఆయన తెలిపారు. దీంతో పాటు కానిస్టేబుల్ పోస్టుల భర్తీ కోసం జరిగిన అర్హత పరీక్షలో తప్పుడు ప్రశ్న లకు గాను 22 మార్కులు కలిపారని కొందరు సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని, ఇది కూడా అవాస్తవమని ఆయన వెల్లడించారు.

# మానవత్వం చాటుకున్న రాహుల్

**హైదరాబాద్,నవంబరు 2 ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మానవత్వం చాటుకున్నారు. రాహుల్ గాంధీని కలిసే క్రమంలో కిందపడ్డారు. వెంటనే రాహుల్ గాంధీ ఆమెను చేయిపట్టి లేపి నీళ్లు అందించారు. దగ్గరకు తీసుకున్నారు. ఆమెకు చెప్పులు తన చేతులతో అం దించారు. రాహుల్‌గాంధీ సపర్యలకు ఆ మహిళ చేతులు ఎత్తి మొక్కింది.

# టిఎస్, ఎపి ఆర్టీసీ ఛైర్మన్ల భేటీ

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థల (టిఎస్ఆర్టీసీ, ఎపిఎస్ఆర్టీసీ) ఛైర్మన్లు బి గోవర్ధన్‌రెడ్డి, మల్లిఖార్జునరెడ్డిలు భేటీ అయ్యారు. ఈ విషయాన్ని గోవర్ధన్‌రెడ్డి తన ట్విట్టర్ ఖాతాలో వెల్లడించారు. హైదరాబాద్ వచ్చిన మల్లిఖార్జునరెడ్డి నేరుగా గోవర్ధన్‌రెడ్డి ఇంటికి వెళ్లారు. ఈ నేపథ్యంలో ఆయనకు గోవర్ధన్‌రెడ్డి ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎపిఎస్ఆర్టీసీ ఛైర్మన్‌ను టిఎస్ఆర్టీసీ ఛైర్మన్ సన్మా నించారు. ఈ భేటీ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఆర్టీసీ సేవలపై చర్చించుకున్నట్లు ట్విట్టర్‌లో పేర్కొన్నారు. రెండు రాష్ట్రాల ఆర్టీసీల మధ్య మరింత మరింత సత్ సంబంధాలు దిశగా చర్చలు జరిగాయి. ఇం దులో భాగంగా విజయవాడలోని ప్రధాన బస్ స్టేషన్‌తో పాటుగా, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన నగరాల్లో ఉన్న బస్ స్టేషన్లలో తెలంగాణ బస్సులు నిలుపుదలకు మరిన్ని ప్లాట్‌ఫామ్స్‌ను పెంచాలని గోవర్ధన్‌రెడ్డి కోరారు. అలాగే బస్ స్టాండ్లలో మరిన్ని సదుపాయలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# 2023 టిటిడి క్యాలెండర్లు విడుదల



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచంలోని హిందూ భక్తులు తమ ఇళ్లల్లో ఇష్టదైవం ఏడుకొండల వేంకటేశ్వర స్వామి ప్రతిమలతో రూపొందిన నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలు కలిగిఉంటే దేవుడు ఇంట్లో కొలువైనట్లు విశ్వాసం వ్యక్తంచేస్తుంటారు. అంతటిప్రాధాన్యత, ప్రాచుర్యం పొందిన ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం క్యాలెండర్లు, డైరీలను ప్రతిఏడాదికేడాది నూతన హంగులతో రూపొందించి భక్తులకు అందుబాటులో ఉంచుతారు. 2023 నూతనసంవత్సరానికి సంబంధించిన టిటిడి క్యాలెండర్లు, డైరీలను ఇప్పటికే విడుదల చేసింది. ఈఏడాది వీటిని కొనుగోలుచేయడానికి తిరుమల, తిరుపతితోబాటు దేశ వ్యాప్తంగా ఉన్న టిటిడి సమాచార కేంద్రాల్లో, పుస్తక విక్రయశాలల్లో సిద్ధంగా ఉన్నాయి. దేశవిదేశాల్లోని భక్తులు వీటికోసం పుణ్యక్షేత్రం తిరుమల, తిరుపతికేగాక మరి ఎక్కడకు వెళ్లవలసిన అవసరం లేకుండా ఇంటి వద్ద నుంచే బుక్‌చేసుకునే వీలుకల్పించారు. సహజంగానే ప్రతి ఏడాది టిటిడి ముద్రించే వీటికి భారీడిమాండ్ ఉంటుంది. గతంలో కొన్ని ప్రైవేట్ కొరియర్స్ సంస్థలు, తపాలశాఖ వీటిని దేశ విదేశాల్లో ఉన్న భక్తులకు దూరాన్ని బట్టి ఛార్జీ వసూలుచేసేవారు. ఈ ఏడాది టిటిడి తమ సొంత వెబ్‌సైట్‌లోనే క్యాలెండర్లు డైరీలు ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకునే వీలుకల్పించింది. ఈనెల నుంచే ఆన్‌లైన్‌లో వీటిని సులభంగా పొందడానికి అవకాశం కల్పించారు. టిటిడి అధికారిక వెబ్‌సైట్‌లోకి "తిరుపతిబాలాజీ.ఎపి.జీవోవి.ఇన్"ద్వారా లాగిన్ అయిన తరువాత భక్తులకు కావలసిన వాటిని బుక్ చేసుకోవాలి. వెబ్‌సైట్‌లో కుడివైపు చివరలో ఉన్న పబ్లికేషన్స్ ఓపన్ చేయాలి. ఓపన్ చేసి ఎక్కడకు ఏవేవి బుక్ చేసుకుంటారనే సమాచారం టైప్‌చేయాలి. భక్తులు తమ చిరునామాను బుక్‌చేసిన తరువాత పేమెంట్ ఆప్షన్‌మ వస్తుంది. అక్కడ కార్డ్, ఆన్‌లైన్, యుపిఐ పేమెంట్ల ద్వారా నచ్చిన వాటిని బుక్‌చేసుకోవచ్చు. 2023 ఏడాది నూతన సంవత్సరం 12 పేజీల రంగుల శ్రీవారి క్యాలెండర్ 130 రూపాయలు, శ్రీవేంకటేశ్వరస్వామివారు ఉన్న నిలువెత్తు సింగిల్ క్యాలెండర్ 20 రూపాయలు, శ్రీవారుపద్మావతి అమ్మవారు ఉన్న క్యాలండర్ 15 రూపాయలు, పెద్దడైరీ 150 రూపాయలు, చిన్నడైరీ 120 రూపాయలు, టేబుల్ క్యాలెండర్ 75రూపాయ లుగా నిర్ణయించారు. వీటిని ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకుని ఇంటివద్దకే తెప్పించుకునే భక్తులకు అదనపు ఛార్జీలు వసూలుచేస్తారు. ఈ ఏడాది రానున్న నూతన ఆంగ్ల సంవత్సరానికి సంబంధించి పెద్దమొత్తంలోనే ముద్రించారు. ఇప్పటికే వీటి అమ్మకాలు భక్తుల నుంచి అనూహ్యస్పందన ఉందని టిటిడి పేర్కొంది.

# 9న ఒంగోలులో శ్రీనివాసకల్యాణం




**తిరుమల,నవంబరు 2, ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఈనెల 9వతేదీ బుధవారం సాయంత్రం ఒంగోలు శివార్లలోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల సమీపంలోని మైదానంలో శ్రీనివాస కల్యాణం నిర్వహిస్తారు. టిటిడి హెచ్‌డిపిపి ఆధ్వర్యంలో 9వతేదీ సాయంత్రం 6గంటల నుంచి రాత్రి 8గంటల వరకు ఈ కళ్యాణం నిర్వహిస్తారు. ఇందుకుగాను తిరుమల నుంచి శ్రీమలయప్ప స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులు ఒంగోలు కల్యాణానికి తీసుకుని వెళతారు. తిరుమల ఆలయం నుంచి ప్రధాన అర్చకులు హాజరై స్వామివారి కల్యాణం వైభవంగా నిర్వహిస్తారు.

# కంచుగడప వద్ద కుంగిన 'వీరభద్రస్వామి విగ్రహాం'

**శ్రీకాళహస్తి,నవంబరు 2 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీ శ్వరాలయం పురాతనమైనది. వేల సంవత్సరాల చరిత్రకల్గినది. బుధవారం సాయంత్రం ఆలయ కంచుగడప వద్ద ఉన్న 'వీరభద్రస్వామి విగ్రహం' ఓ పక్కకు ఒరిగింది. దాంతో ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి జోరువానలో ముచ్చె మటలు పట్టాయి. ఈ సంఘటన బయటకు తెలియకుండా పరుగులు తీసారు. వెంటనే విగ్రహం కింద ఇసుక వేసి సరి చేయటానికి ప్రయత్నించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం వేల సంవత్సరాల క్రితం నాటి కట్టడం కాబట్టి ప్రమాదం పొంచి ఉంది, ఆలయ ఉపరితలం ఽకూడా లీకేజీలకు నిలయంగా మారింది. మూడుసార్లు లీకేజీల అరెస్టుకు మరమ్మ త్తులు చేసారు. అయితే ఇటీవల ఐఐటి నిపుణులు,పురావస్తుశాఖ అధికారులు శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అభ్యర్థన మేరకు పరిశీలించారు. వారు క్షుణ్ణంగా పరిశీలించిన మీదట పై కప్పులో వేసిన మూడు లేయర్లవల్ల వర్షం కురిసినపుడు లీకేజీలు ఏర్పడ టానికి కారణమైందని సుమారుమూడు అడుగుల మేరకు పైకప్పు నుంచి తొలగించి నేటి సాంకేతిక పరిజ్ఞానంతో మరమ్మత్తులుచేస్తే తప్ప లీకేజీలు అరెస్టు కాదని స్పష్టం చేసారు.

**వీరభద్రస్వామి విగ్రహం ఒరగటం: విస్మయం:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలోని ప్రధాన ఆలయంలో ప్రవేశించటానికి ముందు భక్తులు విభూది ధరిం చుటకు ఏర్పాటుచేసారు. ఇక్కడే పెద్ద గంట ఏర్పాటు చేసారు. కాగా ఇక్కడ ఓ విగ్రహం ఉంటుంది. ఇది బయట ఉండటంతో వర్షం వస్తే తడుస్తుంది. అయితే బుధవారం హఠాత్తుగా విగ్రహం ఒరిగింది. అయితే అధికారులు వర్షం నీటి వల్ల ఇలా జరిగింది సమర్థించుకున్నారు. విగ్రహం సుమారు మూడు అంగుళాలు పక్కకు ఒరిగింది. వెంటనే అధికారులు ఇసుక బస్తాలు వేసి సరి చేయటానికి ప్రయత్నించారు. విషయం తెలిసిన వెంటనే విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులు తండ్లు వేసి నిలబెట్టారు. అయితే వెంటనే



**వర్షపు జల్లులే కారణమంటున్న ఆలయాధికారులు**

విగ్రహం పూర్తిగా వాలిపోయి ఉంటే సమస్యగా మారేది. జరిగిన సంఘటనకు సంబంధించి అధికారులు మీడియా మీదకట్టడి చేయటం కన్నా ఎందుకు ఇలా జరిగిందో పరిశీలన జరుపుకోవాల్సి ఉంది. సంఘటన జరిగిన తరువాత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పరిశీలించుకోవాలి. అలా కాకుండా సమర్థించుకుంటే భవిష్యత్తులు జరిగే విపత్తులకు సమాధానం చెప్పుకోవాల్సి ఉంటుంది. ఎందుకు జరిగిందో పరిశీలన జరుపుకోవాలి. గతంలో దేవస్థానం ఇంజనీ రింగ్ నిర్లక్ష్యంతో శ్రీకృష్ణదేవరాయలచే 1516లో నిర్మించిన రాజగోపురం 2010లోకుప్పకూలి పోయింది. ఇప్పటికైనా అధికారులు నిబంధనల ఉచ్చుతో సరిపెట్టుకోకుండా ఆలయం లీకేజీలను అరెస్టు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుతం దిగువన ఉన్న విగ్రహం ఒరిగిందంటే అధికారులు పాలకులు 'టేకిట్‌ఈజీ'గా తీసుకుంటే సరిపోదనే విషయాన్ని గ్రహించాలి. సంఘటన జరిగిన వెంటనే పరిస్థితిని ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాథన్‌గురుకుల్, ఆలయ ధర్మకర్తల మండలిఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పరుగులు తీసారు.

BAJAJ FINSERV

బంగారు వస్తువులు వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యూవెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న "కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("మియమాలుషరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) మియమాలు&షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్
(e) (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

ఆదిలాబాద్ (17-11-22): PV97GOL3057710, 3057427, 3114874, 3164554, 3048820, 3085467, 3052693, 3164283, 3127321, 3146503 ఆర్మూర్ జిఎల్ (17-11-22): PB56GOL3053038, 3090216, 3053908, 3138070, 3078383, 3077215, 3049746, 3046768, 3121855, 3137882, 3150556 బాన్సువాడ (17-11-22): P55MGOL3074616, 3143500 భోధన్ (17-11-22): P90HGOL3141255, 3088978, 3131407, 3048448, 3085041, 3056686, 3105833, 3064421, 3049583, 3077526, 3128019, 3101183, 3053058 భోంగీర్ (17-11-22): P93HGOL3089614 భూపాలపల్లి (17-11-22): PZ34GOL3072107, 3132360, 3110477, 3164405, 3115145, 3148459, 3068712, 3099429 చౌటుప్పల్ (17-11-22): P56MGOL3063212, 3141289 గద్వాల్ (18-11-22): P4J7GOL3169193, 3158094, 3094305, 3094428 గజ్వేల్ (18-11-22): P99CGOL3072836, 3133604, 3062871 హాలియా (18-11-22): P96UGOL3169367 హుస్నాబాద్ (19-11-22): P59MGOL3136015, 3088946 ఇబ్రహీంపట్నం (19-11-22): P19WGOL3076685, 3096954 జగిత్యాల్ (19-11-22): PU61GOL3058738 జమ్మికుంట (19-11-22): P6V1GOL3128950, 3057175, 3152927 కాగజ్‌నగర్ (19-11-22): P71MGOL3067037 కామరెడ్డి జిఎల్ (19-11-22): P86QGOL3086513, 3077968, 3049504, 3163990, 3169161, 3096027, 3112126, 3072651, 3099480, 3091591, 3142271, 3090420, 3133787, 3094575, 3137222, 3085453, 3163647, 3142418 కరీంనగర్ (19-11-22): P565GOL3084890, 3168377, 3147726, 3095151 ఖమ్మం (21-11-22): P546GOL3114490, 3141082, 3094633, 3050206, 3051162, 3167276, 3066329 ఖమ్మం జిఎల్ (21-11-22): PB54GOL3105504, 3132867, 3095682, 3169641 కొత్తగూడెం (21-11-22): P7B6GOL3102128, 3162301, 3072471, కోరుట్ల (21-11-22): PV44GOL3102758, 3170075, మధిర (21-11-22): P6K8GOL3100031, 3157347 మహబూబ్‌నగర్ టీఎల్ (22-11 22): P89HGOL3115269 మహబూబ్‌నగర్ (22-11-22): P551GOL3138218, 3126616 మంచిర్యాల (22-11-22): P544GOL3073975, 3122842 మణుగూరు (22-11-22): P21QGOL3085238, 3049036, 3076756, 3136621 మెదక్ టిఎల్ (22-11-22): P92HGOL3101772, 3061672, 3096112 మిర్యాలగూడ (22-11-22): P7B7GOL3147430 నాగర్‌కర్నూల్ (22-11-22): P21DGOL3141004, 3142845, 3084079, 3100805 నల్గొండ (22-11-22): P558GOL3057992, 3058052, 3100607, 3057867, 3058225, 3100707, 3058184, 3057821, 3057750, 3104904, 3067541, 3057961 నర్సంపేట (23-11-22): P23DGOL3162106 నిర్మల్ (23-11-22): PU60GOL3061682, 3109517, 3132836, 3157279, 3132627, 3073894, 3114536 నిజామాబాద్ (23-11-22): P561GOL3094861, 3105778, 3142232, 3064130, 3163826, 3143857, 3089073, 3143592, 3077270, 3061908, 3105858 నిజామాబాద్ జిఎల్ (23-11-22): PB94GOL3142509, 3152544, 3125874, 3073556, 3132114, 3095397, 3127974, 3169065 పటాన్‌చెరు (23-11-22): PY29GOL3102520 పెద్దపల్లి (24-11-22): PZ33GOL3137815, 3062497, 3143715 రామగుండం (24-11-22): P6W4GOL3152436, 3106586, 3141414, 3050113, 3138159, 3136360, 3122255, 3079036, 3137329 సదాశివపేట (24-11-22): P91HGOL3121620 సహద్‌నగర్ (24-11-22): P22DGOL3107812, 3119731, 3152351, 3148113 సంగారెడ్డి (24-11-22): P4D3GOL3084547, 3132722, 3168211, 3132074, 3110311, 3076885, 3132810, 3094983, 3131862, 3147877, 3142089 సతుపల్లి (25-11-22): P94HGOL3099921, 3051325, 3105912, 3156715, 3096093, 3068769 శంషాబాద్ (25-11-22): PY30GOL3102339, 3168351 సిద్దిపేట (25-11-22): PU57GOL3096023, 3120066 వనపర్తి (26-11 22): PU55GOL3083675, 3164579, 3063979 వరంగల్ (26-11-22): P592GOL3085601, 3076234, 3127878, 3048420, 3109803, 3168035 వరంగల్ జిఎల్ (26-11-22): P04IGOL3145768, 3125920, 3085127 వరంగల్ జిఎల్ రెండు (26-11-22): PB55GOL3099534 యెల్లందు (26-11-22): P20QGOL3071337, 3099907

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

# పుతిన్‌కు ఆరోగ్య సమస్యలు

### క్యాన్సర్, పార్కిన్‌సన్స్..?



**మాస్కో:** ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రారంభించినప్పటి నుంచీ పాశ్చాత్య మీడియాలో పుతిన్ ఆరోగ్య సమస్యలపై పలు కథనాలు వెల్లడయ్యాయి. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఇక ఎంతోకాలం బతకరనేదాకా ఆ కథనాలు సాగాయి. ఇక యుకె నిఘావర్గాలైతే..పుతిన్‌కు క్యాన్సర్ అంటూ నివేదిక ఇచ్చాయి. తాజాగా పుతిన్ ఆరోగ్యంపై సామాజిక మాధ్యమాల్లో ఓ ఫోటో వైరల్ అయింది. పుతిన్ శరీర రంగు మారిందని, అతని చేతులు ఒక్కసారిగా నల్లరంగులోకి మారాయని, అందుకు కారణం ఓ రకమైన ఇంజెక్షన్ తీసుకోవడమేనంటూ తాజా కథనంలో పేర్కొన్నారు. పుతిన్ ఇటీవలే 70 ఏళ్ల వయసులో అడుగుపెట్టారు. వయసురీత్యా ఆయనకు పలు సమస్యలు ఉండటం వల్ల ఓ రకం ఇంజెక్షన్లు వాడుతున్నారని, వాటి ఎఫెక్ట్ వల్లే ఆయన శరీర రంగులో మార్పు వచ్చిందని వైద్య నిపుణుల పేరిట పాశ్చాత్య మీడియా పలు కథనాల్ని వెల్లడిస్తోంది. పుతిన్ ప్రస్తుతం పాన్‌క్రియాటిక్ క్యాన్సర్‌తో బాధపడుతున్నారని, ఆయనకు పార్కిన్‌సన్స్ వ్యాధి ప్రాథమిక దశలో ఉన్నదని లీకైన రష్యా ఇంటెలిజెన్స్ దస్త్రాల ద్వారా తెలుస్తోందని ఓ ప్రముఖ పాశ్చాత్య మీడియా సంస్థ పేర్కొన్నది.

### పశువుల అక్రమరవాణా కేసులో..

## ఇడి ముందుకు టిఎంసి నేత కుమార్తె అనుబ్రత మోండల్



**న్యూఢిల్లీ:** కోట్లాది రూపాయల పశువుల అక్రమ రవాణా కేసులో తృణమూల్ కాంగ్రెస్ సీనియర్ నేత అనుబ్రత మోండల్ కుమార్తె సుకన్య మోండల్ బుధవారం ఢిల్లీలోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) ప్రధాన కార్యాలయంలో హాజరయ్యారు. ఇడి వర్గాల సమాచారం ప్రకారం..సుకన్య డైరెక్టర్‌గా ఉన్న కంపెనీలకు సంబంధించిన లావాదేవీలకూ, పశువుల కుంభకోణానికి సంబంధించిన వ్యవహారాలకూ మధ్య ఉన్న లింకులపై దర్యాప్తు జరుపుతున్నారు. ఆమె డైరెక్టర్‌గా ఉన్న కంపెనీలైన ఎఎన్‌ఎం ఆగ్రోకెమ్ ప్రైవేట్ లిమిటెడ్, నీర్ డెవలప్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్‌లకు పశువుల కుంభకోణానికి సంబంధించిన డబ్బు చేరిందన్న కోణంలో ఈ దర్యాప్తు సాగుతోంది. ఈ రెండు కంపెనీలను షెల్ కంపెనీలుగా(అక్రమ లావాదేవీల కోసం ఏర్పాటు చేసినవిగా) ఇడి వర్గాలు అనుమానిస్తున్నాయి. 2013-14లో రూ.3 లక్షల 10 వేలుగా ఉన్న సుకన్య వార్షికాదాయం, 2020-21వరకెల్లా రూ.కోటీ 45 లక్షలకు ఎలా ఎగబాకిందని సిబిఐ ఇప్పటికే ఓ ఛార్జిషీట్‌ను కోర్టుకు సమర్పించింది. అదనంగా ఆమె పేరున రూ.3 కోట్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లను కూడా సిబిఐ గుర్తించింది. ఆమె ఆస్తుల కొనుగోలు వ్యవహారాల్లోనూ అక్రమ సంపాదన ప్రమేయమున్నట్లు దర్యాప్తు సంస్థలు అనుమానిస్తున్నాయి. ఇదే కేసులో(ఆగస్టు 11న) అరెస్టయిన ఆమె తండ్రి అనుబ్రత..బెంగాల్ సిఎం మమతా బెనర్జీకి అత్యంత సన్నిహితుడు. దాంతో, టిఎంసి నేతలపై రాజకీయ కక్షసాధింపులో భాగంగానే కేంద్ర దర్యాప్తు సంస్థలు వేధిస్తున్నాయని మమతాబెనర్జీ ఇటీవల విమర్శలు గుప్పించారు.

## తీగల వంతెన దుర్ఘటన కేసులో నిందితుల తరపున వాదించబోమన్న స్థానిక న్యాయవాదుల సంఘాలు



**మోర్బీ:** గుజరాత్‌లోని మోర్బీ వంతెన దుర్ఘటనకు సంబంధించి స్థానిక న్యాయవాదులు కీలక నిర్ణయం తీసుకున్నారు. దుర్ఘటనకు బాధ్యులుగా భావిస్తున్న నిందితుల తరఫున కోర్టులో కేసు వాదించకూడదని నిర్ణయించినట్లు మోర్బీ, రాజ్‌కోట్ బార్ అసోసియేషన్లు బుధవారం ఓ సంయుక్త ప్రకటనలో తెలిపాయి. దుర్ఘటనలో చనిపోయిన, గల్లంతైనవారి కుటుంబాలకు సంఘీభావంగా ఈ అసోసియన్లకు చెందిన న్యాయవాదులు ఘటనాస్థలి వరకూ ప్రదర్శన నిర్వహించాయి. ఈ కేసులో అరెస్టయిన నిందితుల తరఫున వాదించొద్దని తమ రెండు అసోసియేషన్లు తీర్మానించినట్లు మోర్బీ బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది ఎసి ప్రజాపతి తెలిపారు. ఈ దుర్ఘటనలో చనిపోయినవారికి నివాళులర్పించేందుకు ర్యాలీనిర్వహిస్తున్నామని అసోసియేషన్‌అధ్యక్షుడు జీతూ జడేజా తెలిపారు.మృతుల కుటుంబాలకు మద్దతుగా నిలుస్తామనివారు వెల్లడించారు.

## ఈజిప్టు వాతావరణ సదస్సుకు హాజరవుతాం

### బ్రిటన్ కొత్తప్రధాని రిషిసునాక్ యూటర్న్



**లండన్, నవంబరు 2:**బ్రిటన్ కొత్తప్రధాన మంత్రి రిషిసునక్ తాముఐక్యరాజ్య సమితి వాతావరణ సదస్సులో పాల్గొం టామని ప్రకటించారు. ఈజిప్టులో జరిగే ఈ సమావేశంలో బ్రిటన్‌కూడా పాల్గొంటుందని అంతకుముందు తన ఆర్థికమంత్రి హయాంలో ఈ అంతర్జాతీయ ఈవెంట్‌లో పాల్గొనబోమని కూడా చెప్పిన సునక్ ఇపుడు ప్రధానికాగానే తన నిర్ణయంపైయూటర్న్ తీసుకున్నారు. కాప్27 హాజరుకావడానికి దేశీయంగా ఉన్న కొన్ని బాధ్యతలు తనను కట్టిపడేసాయని అందువల్లనే ఈ సదస్సులో పాల్గొనకూడదనుకున్నామన్నారు. ఈ సదస్సు ఈజిప్టులోని ఎర్రసముద్రం రిసార్టుషర్మ ఇల్‌షేక్‌లో జరుగుతోంది. అయితే విమర్శకులు మాత్రం ఇక అనుభవ రాహిత్యం ఉన్న నాయకుడు తన అవకాశాలను అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, ఇతర యూరోపియన్ అగ్రరాజ్యాలకు అనుగుణంగా కొనసాగిస్తున్నాడని, భుజాలెగరేస్తున్నాడని విమర్శలు చేసారు. వాతావరణ మార్పులపై దీర్ఘకాలికకార్యాచరణ లేకుండా సత్ఫలితాలు రావని పునరుత్పత్తి విభాగంలో పెట్టుబడులు లేకుండా ఇంధనం అనేదే మనకు లభించదని సునక్ తన ట్విట్టర్ హ్యాండిల్‌పై రాసారు. అందువల్లనే వచ్చేవా రంలో జరిగే కాప్27సదస్సుకు తాను హాజరుకావాలనే కోరుకుంటున్నట్లు తెలి పారు. సుస్థిర భవిష్యత్తు, గ్లాస్కో లక్ష్యాలసాధనకోసం అయినా కూడా తాను కాప్27లో పాల్గొనాల్సి ఉందన్నారు. బోరిస్‌జాన్సన్ హయాంలో స్కాటిష్ నగరం గ్లాస్గో కాప్26కు వేదికగా నిలిచింది. అందువల్లనే బ్రిటన్ నెట్‌జీరో ఉద్గారాల సాధనకు ఇతర ప్రపంచ మిత్రదేశాలతో కలిసి నడవాల్సి ఉందని ఆయన భావిస్తున్నారు.

## ఆత్మాహుతి దాడి కుట్రను భగ్నం చేసిన భద్రతా దళాలు !

**శ్రీనగర్, నవంబరు 2:** జమ్మూకశ్మీర్‌లో భద్రతా దళాలు, పోలీసులు సంయుక్తంగా జరిపిన వేర్వేరు దాడుల్లో నలుగురు ఉగ్రవాదులను మట్టుబెట్టారు. అవంతిపొరలో ఆత్మాహుతి ఉగ్రదాడిని ముందుగానే గుర్తించి అడ్డుకొన్నారు. ఈ మొత్తం ఆపరేషన్లు అనంతనాగ్, పుల్వామా జిల్లాల్లో చోటు చేసుకొన్నాయి. అవంతిపొరలోని భద్రతా దళాల క్యాంప్‌పై ఆత్మాహుతి దాడి చేసేందుకు లష్కరే తోయిబా ఉగ్రసంస్థ కమాండర్ ముక్తార్ భ ఓ విదేశీ ఉగ్రవాది, మరో స్థానిక ఉగ్రవాదితో కలిసి సిద్ధమయ్యాడు. భద్రతా దళాలు ముందస్తుగా దాడి చేసి ఈ కుట్రను భగ్నం చేశాయి. ఈ సందర్భంగా జరిగిన ఆపరేషన్‌లో భట్ సహా ముగ్గురు ఉగ్రవాదులు మృతి చెందారు. ఈ విషయాన్ని రాష్ట్ర అడిషనల్ డిజిపి విజయ్‌కుమార్ తెలిపారు. ఘటనా స్థలం నుంచి ఏకే-46, ఏకే-56, పిస్తోల్‌ను స్వాధీనం చేసుకొన్నారు. ముక్తార్ భట్ గతంలో ఓ సిఆర్‌పిఎఫ్ సబ్ ఇన్‌స్పెక్టర్, ఇద్దరు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది హత్యలో నిందితుడు. ఇతడిపై పలు నేరాభి యోగాలు ఉన్నాయి. భద్రతా దళాలకు కశ్మీర్‌లో ఇది పెద్ద విజయం. అనంతనాగ్‌లోని బిజ్‌బెహ్రా వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లో షకీర్ అహ్మద్ అనే ఉగ్రవాదిని ఎన్‌కౌంటర్ చేశారు. హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్ర సంస్థకు చెందిన ఇతడు గతంలో పలు నేరాల్లో పాల్గొన్నట్లు పోలీసులు తెలిపారు. శ్రీనగర్‌లో మరో ఘటనలో ఓ ఉగ్రవాదిని అరెస్టు చేసి అతడి వద్ద నుంచి 10 కిలోల ఐఇడిని, రెండు హ్యాండ్ గ్రనేడ్లను భద్రతా దళాలు స్వాధీనం చేసుకొన్నాయి. ఐఇడిని భద్రతా దళాలు ధ్వంసం చేశాయి.

# పేద ప్రజలకు మేలుచేసే ప్రభుత్వం:మంత్రి కెటిఆర్

## జీవో నెంబర్ 118తో రిజిస్ట్రేషన్ సమస్య పరిష్కారం

**హైదరాబాద్ (ఎల్బినగర్) నవంబరు 2 ప్రభాతవార్త:** పేద, మధ్య తరగతి ప్రజలకు మేలు చేస్తూ వారి సంక్షేమానికి కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం టిఆర్ఎస్ అని రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. మహానగరం కార్యక్రమం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం సాయంత్రం సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించారు. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న ఎల్బీనగర్ నియోజకవర్గం రిజిస్ట్రేషన్ సమస్య పరిష్కారానికి సంబంధించిన జీవో నెంబర్ 118 పత్రాన్ని వేదికపై మంత్రులు కేటీఆర్, సబితఇంద్రారెడ్డి, మహమ్మద్‌అలీ, మల్లారెడ్డి చేతుల మీదుగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ముఖంలో చిరునవ్వు చూడాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. అందులో భాగంగా రెండు దశాబ్దాలకుపైగా నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న రిజిస్ట్రేషన్ సమస్యను పరిష్కరిస్తూ 118జీఓను తీసుకు వచ్చామన్నారు. వివాహాలు చేయాలన్నా, పైచదువులు చదివించాలన్న, వ్యాపారాలు చేయాలన్న నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారి పరిస్థితి దయానియంగా మారిందని ఆయన వ్యక్తం చేశారు. వెయ్యిగజాల వరకు ఉన్న స్థలాన్ని రెగ్యులరైజర్ చేస్తున్నామని, అందుకుగాను రూ.250గజానికి నామినల్ ఫీజు కట్టాల్సి ఉందన్నారు. అధికారులు చేసిన తప్పిదం వల్ల అనేక శాఖలను సమన్వయం చేస్తూ న్యాయపరమైన చిక్కులు భవిష్యత్తులో రాకుండా ఉండేందుకు ప్రయత్నం చేసి సఫలీకృతమయ్యా మన్నారు. దశాబ్దాలుగా చేస్తున్న పోరాటానికి సమరగీతం పాడమన్నారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి టిఆర్ఎస్ పార్టీలో చేరినప్పుడు రిజిస్ట్రేషన్ సమస్య పరిష్కరించాలని తమకు షరతు విధించి పార్టీలో చేరారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రిజిస్ట్రేషన్ సమస్య పరిష్కరించామన్నారు.



జీవో పత్రాన్ని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి అందజేస్తున్న మంత్రులు కెటిఆర్, సబితాఇంద్రారెడ్డి, మల్లారెడ్డి, మహమ్మద్‌అలీ

**రిజిస్ట్రేషన్ జీవో పట్ల కేటీఆర్‌కి కృతజ్ఞతలు: ఎమ్మెల్యే:** ఐటి శాఖ మంత్రి కేటీఆర్‌కు నియోజకవర్గంలోని పలు సమస్యలపై ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి వివరించారు. మెట్రో రైల్‌ను ఎల్బీనగర్ నుంచి పెద్ద అంబర్పేట వరకు పొడిగించాలని, ఎల్బీనగర్ నుంచి నాగోల్ వరకు మెట్రో లింకును కలపాలని విజ్ఞప్తి చేశారు. రెండున్నర విషాదాలుగా రిజిస్ట్రేషన్ సమస్యతో ఇబ్బంది పడుతున్న ప్రజల సమస్యలను అర్థం చేసుకొని మంత్రి కేటీఆర్ కొత్త జీవో తీసుకువచ్చి సమస్యను పరిష్కరించడం పట్ల సభాముఖంగా కృతజ్ఞతలు తెలియజేశారు. 45 కాలనీవాసుల పోరాటాన్ని అర్థం చేసుకొని నేడు కేటీఆర్ నెరవేర్చారని పేర్కొన్నారు. మన నగరం కార్యక్రమంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల గుండెచప్పుడు వింటుందనడానికి రిజిస్ట్రేషన్ సమస్య నిదర్శనం అన్నారు. ఫతుల్లాగూడా సర్వేనెంబర్ 58లో పట్టాలు ఇవ్వాలని నందనవనంలో డబల్ బెడ్ రూమ్ పనులు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. వందలాది కోట్లతో నాలానిర్మానాలు, ఫ్లైఓవర్లు, అండర్ పాసులు నిర్మించడం పట్ల కేటీఆర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు మల్లారెడ్డి, మహమూద్ అలీ, రాష్ట్ర పర్యాటకశాఖ అభివృద్ధి చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, ఎమ్మెల్సీలు దయానంద్‌గుప్తా, ఎగ్గే మల్లేశం, ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీమేయర్ శ్రీలత, ముద్దగోని రామ్మోహన్‌గౌడ్ పాల్గొన్నారు.

**కేటీఆర్ సభలో ఫ్లెక్సీల గొడవ**

దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్‌ల సమస్య పరిష్కారం కోసం జీవో విడుదల చేసేందుకు సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ప్రభుత్వం బహిరంగ సభను ఏర్పాటు చేసింది. ఈ సభలో మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ జీవోను విడుదల చేయనున్నారు. మననగరం పేరుతో జీహెచ్‌ఎంసీ నిధులతో అధికారిక కార్యక్రమం ఏర్పాటుచేసి టీఆర్ఎస్ ఫ్లెక్సీలు పెట్టాడాన్ని లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్‌రెడ్డి ఇండోర్‌స్టేడియంలో బుధవారం నిరసన వ్యక్తం చేశారు. మననగరం కార్యక్రమానికి స్వాగతం అంటూ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి ఫ్లెక్సీ ఏర్పాటు చేసి నినాదాలు చేశారు. దీంతో పోలీసులు కార్పొరేటర్‌ను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కార్పొరేటర్ పెట్టిన ఫ్లెక్సీలను పోలీసులు తొలగించారు.

## రాజాసింగ్‌పై పిడి నమోదుపై హైకోర్టులో విచారణ వాయిదా

**హైదరాబాద్, నవంబర్ 2, ప్రభాతవార్త:** గోషామహల్ ఎంఎల్ఎ రాజాసింగ్ (బిజెపి)పై నమోదైన పిడి చట్టంపై హైకోర్టులో బుధవారం జరిగిన విచారణ గురువారానికి వాయిదా పడింది. దీనిపై బుధవారం జరిగిన విచారణలో అడ్వకేట్ జనరల్ సర్కారు తరపున వాదనలు వినిపిస్తూ రాజాసింగ్‌పై చట్ట ప్రకారమే పిడి నమోదు చేసి, అ మలు చేశారని, ఎక్కడా నిబంధనలు ఉల్లంఘించలేదని తెలిపారు. ఈ విషయంలో రాజాసింగ్ తరపు న్యాయవాదులతో పాటు ఇతరులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అ వాస్తవమని ఆయన తోసిపుచ్చారు. అయితే ఈ వాదనలతో రాజాసింగ్ తరపు న్యాయవాది రవి ఏకీభవించలేదు. రాజాసింగ్‌పై పిడి నమోదు, అమలులో ఎక్కడా నిబం ధనలు పాటించలేదని, సుప్రీంకోర్టు సూచనలను అమలు చేయలేద ని ఆయన తెలిపారు. సర్కారుతో పాటు పోలీసులు కావాలనే ఇదంతా చేసినట్లుగా వుందని ఆయన వెల్లడించారు. ఇరువర్గాల వాదనలు విన్న తరువాత దీనిపై విచారణను హైకోర్టు గురువారానికి వాయిదా వేసింది.

## విస్సన్నపేట పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్‌ని అంటూ నకిలీ కానిస్టేబుల్ హాల్‌చల్

**ఎ కొండూరు, నవంబరు 2, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమల పాడు గ్రామంలో విస్సన్నపేట పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్‌నుఅంటూ,పూటుగా మద్యం సేవించి, వచ్చిపోయే వాహనాలను ఆపి లైసెన్స్ పత్రాలు చూపాలని అంటూ వాహనాలకు అడ్డంగా నిలబడి వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందుల పాల్జేస్తూ హాల్‌చల్ సృష్టించాడు. చంద్రపట్ల పెద్ద తండాకు చెందిన గిరిజన యువకుడు బాణావతు ప్రసాద్ (బాబు) అనే నకిలీ కానిస్టేబుల్, ఈ నేపథ్యంలో స్థానిక ఆర్‌ఎంపి డాక్టర్లు కోలా ఉమా మహేశ్వర రావు, కోలా నరసింహారావు (ఎంపిటిసి) రంగ ప్రవేశం చేసి ట్రాఫిక్ స్థంభించడంతో స్థానిక సచివాలయ మహిళ సంరక్షకురాలికి ఫోన్ చేయగా, ఆమె సంఘటన స్థలానికి వెళ్లి ఎస్సైతో ఫోన్‌లో మాట్లాడుతుండగా బైక్‌తో సహా పరారయ్యాడు. ఇకనైనా ఈ గ్రామంలో మద్యం సేవించి, వాహనాలను ఆపి, వాహనదారులను బెదిరించి, మహిళా సంరక్షకురాలి ముందే బైక్‌తో సహా ఉడాయించిన ఈ ప్రసాద్ (బాబు) అనే నకిలీ పోలీస్‌పై చట్టపరమైన చర్యలు తీసుకొని, శాంతి భద్రతల పరిరక్షణకు వాహనదారుల్లో అభద్రతా భావాన్ని పోగొట్టాలాని గ్రామ ప్రజలు, ప్రజా ప్రతి నిధులు ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ (విజయవాడ)కు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అమరావతిపై తీర్పు ఇచ్చాం కదా!

## ఇంకా పాదయాత్ర ఎందుకు?ఎపి హైకోర్టు కీలక వ్యాఖ్యలు

**విజయవాడ,నవంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతినే రాజధానిగా కొనసాగించాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తీర్పును ఇచ్చిన తరువాత, పాదయాత్ర చేయాల్సి అవసరం ఏముందని హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది.యాత్రలో ముందు రైతులు వెనుక రాజకీయ నా యకులు ఉండాల్సిన అవసరం ఎందుని వ్యాఖ్యానించింది. రైతుల మహాపాదయాత్రలో పాల్గొనేందుకు తమకు అవకాశం కల్పించాలనికోరుతూ రైతాంగ సమాఖ్య హైకోర్టును ఆశ్రయించింది.పాదయాత్రలో రెండు వేలమంది వరకు పాల్గొనేందుకు అవకాశం ఇవ్వా లని కోర్టు కోరింది. ఫిర్యాదుదారుల తరపున సుప్రీం కోర్టు న్యాయవాది ఆదినారాయణరావు వాదిస్తూ సంఘీభావం తెలపడం, తమ నిరసనను తెలియచేయడం అనేవి తమప్రాథమిక హక్కును ఉపయోగించడమేనన్నారు. రాజధాని అమరావతిపై హైకోర్టు తీర్పు ఇచ్చిన తరువాత మూడు రాజధాను లకు అనుకూల రీతిలో ప్రభుత్వం ప్రకటనలు చేయిస్తోందని రైతాంగ సమాఖ్య న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. కర్నూలులో ర్యాలీలను ప్రోత్సహిస్తోందని. రౌండ్ టెబుల్ సమావేశాలు నిర్వహిస్తోందని వివరించారు.హైకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చిన తరువాత అమరావతి అనుకూల రీతిలో పాదయాత్రలు సరికాదని న్యాయస్థానం ధర్మాసనం వ్యాఖ్యానించింది. మూడు రాజధానులకు అనుకూలరీతిలో ఉద్యమాలు చేయడం మంచిది కాదన్నారు.పాదయాత్ర అంశంపై సింగిల్ జడ్జి వద్దకు వెళ్లాలని ధర్మాసనం సూచించింది.ఇప్పటికి సింగిల్ జడ్జిలు ఇరువురు తమ ఉత్తర్వులు ఇచ్చా రని హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు. అయినా బాధితులు కోర్టుకు రావాలిగాని వేరేవాళ్ళు రావడం ఏమిటని ధర్మాసనం పిటిషరులను ప్రశ్నించింది. కేసు విచారణను సోమవారానికి వాయిదా వేసింది.

# 2 రోజులు విశాఖలో ప్రధాని మోడీ

### 11, 12 తేదీల్లో ఏడు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం, శంకుస్థాపన

### బహిరంగ సభకోసం ఏయూ ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్ పరిశీలించిన ఎంపి విజయసాయి

### రాజకీయాలకు అతీతంగా ప్రధాని సభ విజయవంతం చేయాలని పిలుపు

**ప్రభాతవార్త, నవంబరు 2, విశాఖపట్నం :** ఈనెల 11, 12 తేదీల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశాఖపట్నంలో పర్యటించి ఏడు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేయనున్నారని, ప్రజలనుద్దేశించి బహిరంగ సభలో మాట్లాడనున్నారని రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్సీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈనెల 12న ప్రధాని బహిరంగ సభ కోసం ఏయు ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్‌ను జిల్లా అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ప్రధాని బహిరంగ సభ, ప్రారంభోత్సవ, శంకుస్థాపన కార్యక్రమాలు పిఎంఓ ఖరారు చేయగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహణ బాధ్యతలు చేపడుతుందని అన్నారు. ఇది రాజకీయ పార్టీలకు సంబంధించిన కార్యక్రమం కాదని, పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోన్న కార్యక్రమమని అన్నారు. ప్రధాని 11న విశాఖకు చేరుకుంటారని, 12వ తేదీ ఉదయం బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి మాట్లాడుతారని అన్నారు. ప్రధానమంత్రి విశాఖ విచ్చేస్తున్న సందర్భంగా అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నేతలు ఘనంగా స్వాగతం పలుకుతారని అన్నారు. ఈ సందర్భంగా రైల్వేజోన్‌పై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు బదులిస్తూ, రైల్వేజోన్ పై ఇప్పటికే రైల్వే మంత్రి స్పష్టమైన సమాచారం ఇచ్చారని గుర్తు చేశారు. ప్రధాని భద్రతా కారణాల దృష్ట్యా పర్యావరణానికి హానికలిగించకుండా చెట్లు నరకకుండా సమీప ప్రాంతానికి తరలించే ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ప్రధాని పర్యటనకు సంబంధించి పిఎంఓ కార్యాలయం నుంచి మినిట్ టూ మినిట్ ప్రోగ్రాం వివరాలు త్వరలో అందనున్నాయని వివరించారు. ఏయూ ఇంజనీరింగ్ కాలేజ్‌గ్రౌండ్‌తో పాటు యూనివర్సిటీ ప్రాంగణంలో పార్కింగ్ ఏర్పాట్లు కోసం మరికొన్ని క్రీడా స్థలాలు పరిశీలించారు. యూనివర్సిటీలో పలు బహిరంగ ప్రదేశాలను సుమారు 2 గంటల పాటు జిల్లా కలెక్టర్ మల్లికార్జున, పోలీసు కమిషనర్ శ్రీకాంత్, జివిఎంసీ కమిషనర్ రాజాబాబు, ఏయు వైస్‌చాన్సలర్ ప్రసాద్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించారు. బహిరంగ సభ ఏర్పాట్లపై కలెక్టర్‌ఇతర ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి సుదీర్ఘంగా చర్చించారు. జిల్లా కలెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ రూ.10472 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు ప్రధాని చేతుల మీదుగా శంకుస్థాపన, ప్రారంభోత్సవం జరగనుందని అన్నారు. విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ ఆధునీకీకరణ, రాయపూర్-విశాఖపట్నం 6లైన్లరహదారి, కాన్వెంట్ జంక్షన్-షీలానగర్ పోర్టురోడ్డు అభివృద్ధి, విశాఖపట్నం రైల్వే స్టేషన్ పునరుద్ధరణ, గెయిల్‌కు సంబంధించి శ్రీకాకుళం-అంగుళ్ పైప్‌లైన్ ఏర్పాట్లు, నరసన్నపేట-ఇచ్ఛాపురం రోడ్డు అభివృద్ధి, ఓఎన్ జీసీ యూ ఫీల్డ్ డెవలప్‌మెంట్ ఇన్ ఈస్టర్న్ ఆఫ్ షోర్ కార్యక్రమానికు శంకుస్థాపన, ప్రారంభో త్సవం నిర్వహిస్తారని అన్నారు. కార్యక్రమంలో తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త కెకె రాజు, పలువురు పోలీసు ఉన్నతాధికారులు, ఇతర పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సిఎం అభ్యర్థిగా కాపును ప్రకటించగలరా?

### మంత్రులు నోరు అదుపులో పెట్టుకోవాలి: వచ్చే ఎన్నికల్లో సత్తా చూపిస్తాం, జనసేన కాపుల ఆత్మీయ సమావేశంలో సవాల్

**తాడేపల్లిగూడెం,నవంబరు 2,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో వైకాపా ముఖ్య మంత్రి అభ్యర్థిగా కాపులను ప్రకటించగలదా...అని జనసేన కాపుల ఆత్మీయ సమావేశం అధికార పార్టీకి సవాల్ విసిరింది. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లి గూడెంలో నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి బొలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనసేన కాపుల ఆత్మీయ సమావేశం బుధవారం జరిగింది. దీనికి రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల నుంచి జనసేన కాపు ముఖ్య నాయకులతో పాటు కాపు సంక్షేమ సేననాయకులు, ముఖ్య కాపునాయకులు పలువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కాపులు ఎప్పుడూ పల్లకీ మోసే బోయీల గానే ఉండాలా...పల్లకీలో రాజుగా కూర్చోవడానికి సరిపోరా...అంటూ విరుచుకు పడ్డారు. ప్రస్తుతం అధికారంలోఉన్న వైయస్సార్సీ కాపులతో చెలగాట మాడు తోందని, వచ్చే ఎన్నికల్లో కాపుల సత్తా ఏమిటో చూపిస్తామని ప్రకటించారు. వైఎస్సార్సీ ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు, యంపిలు, మంత్రులుగా ఉన్న కాపులు ముఖ్యమంత్రి జగన్ మెప్పుకోసం కాపు జాతికి ద్రోహం చేస్తున్నా రని, వారంతా చరిత్ర హీనులుగా మిగిలిపోతారని వక్తలు హెచ్చరించారు. పద వులు కోసం జాతికి ద్రోహం చేయడం తగదన్నారు. జనసేన పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థి పవన్ కళ్యాణ్ అని, జనసేన అధికారంలోకి వస్తే పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అవుతారని ప్రకటించారు. వైఎస్సార్సీ నుంచి కాపులను సిఎం అభ్యర్థిగా ప్రకటించగలరా అని సవాల్ విసిరారు. రాష్ట్రంలో అత్యధిక శాతంగా ఉన్న కాపులకు రాజ్యాధికారం దక్కవలసిందేనన్నారు. దీనికోసం రాష్ట్రవ్యాప్తంగా అవసరమైతే ఆత్మీయ సమావేశాలు నిర్వహించి కాపులను చైతన్యపరుస్తామని, వచ్చే ఎన్నికల్లో కాపులంతా పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రి చేసేందుకు జనసేన కు మద్దతు ఇవ్వవలసిందిగా కోరతామన్నారు.

# 10 క్షిపణులను ప్రయోగించిన ఉత్తరకొరియా

**ప్యాంగ్యాంగ్, నవంబరు 2:** ఉత్తరకొరియా బుధవారం ఏకంగా 10 బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. వీటిల్లో కొన్ని దక్షిణ కొరియా సముద్ర జలాల్లో పడ్డాయి. ఈ విషయాన్ని దక్షిణ కొరియా జాయింట్ చీప్స్ ఆఫ్ స్టాఫ్ పేర్కొన్నారు. ఇంత దగ్గరగా ఉత్తరకొరియా క్షిపణులు పడడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. దక్షిణ కొరియాకు చెందిన ఉల్లెంగ్డో ద్వీపంలో గగనతల రక్షణ వ్యవస్థ సైరన్‌లు మోగుతూనే ఉన్నాయి. మరోవైపు దక్షిణకొరియా- అమెరికా విజిలెంట్ స్ట్రామ్ పేరిట యుద్ధవిన్యాసాలను ప్రారంభించాయి. వీటిల్లో 240 యుద్ధవిమానాలు పాల్గొంటున్నాయి. ఈ విన్యాసాలను ఉత్తర కొరియా తీవ్రంగా ఖండించింది. తమపై దండయాత్ర జరపాలనే దురుద్దేశంతోనే అమెరికా, దక్షిణ కొరియాలు సంయుక్తం సైనిక విన్యాసాలకు పాల్పడుతున్నాయనీ, దీనికి తమవైపు నుంచి శక్తిమంతమైన ప్రతి చర్యలు ఉంటాయని ఉత్తరకొరియా విదేశాంగ శాఖ హెచ్చరించింది. ఆ ప్రతిచర్యలు ఏమిటో వివరించకపోయినా, అణ్వాయుధ పరీక్షను మరికొన్ని వారాల్లో నిర్వహించేందుకు ఉత్తర కొరియా సన్నాహాలు చేస్తున్నట్లు నిపుణులు భావిస్తున్నారు. దక్షజణ కొరియా సైన్యం యేటా నిర్వహించే 12 రోజుల అభ్యాసాలను ఇటీవలే ముగించింది. అందులో అమెరికన్ సైనికులూ పాల్గొన్నట్లు వార్తలు వచ్చాయి. అనంతరం ఉభయ దేశాల యుద్ధ విమానాల విన్యాలు ఆరంభమయ్యాయి. వచ్చే శుక్రవారం ఇవి కొనసాగుతాయి. కొవిడ్‌కు తోడు, ఉత్తరకొరియాతో దౌత్య సంబంధాలకు అనుకూల వాతావరణం ఏర్పరచాలన్న తలంపు వల్ల కొన్నేళ్లుగా అమెరికా, దక్షిణ కొరియాలు సంయుక్త సైనిక విన్యాసాలను నిలిపేశాయి. ప్రపంచవ్యాప్తంగా సంక్షోభ పరిస్థితులు పెరిగిన సమయంలో ఉత్తరకొరియా అధినేత కిమ్ తన ఆయుధ సంపత్తిని ప్రదర్శిస్తున్నాడని నిపుణులు విశ్లేషిస్తున్నారు. దక్షిణ కొరియాపై టాక్టికల్ అణుబాంబు ప్రయోగానికి సిద్ధమవుతున్నామని గత నెల ఆ దేశానికి చెందిన మీడియా ప్రకటించింది. మరోవైపు ఈ క్షిపణి పరీక్షలపై జపాన్ ప్రధాని కిషిదా స్పందించారు.

## రాజకీయ నాయకులు, మాజీ సైనికోద్యోగులపై జమ్ములో ఉగ్రదాడి

### హెచ్చరికలు జారీ చేసిన ఇంటెలిజెన్స్

**న్యూఢిల్లీ, నవంబరు2:** రాజకీయ నాయకులు, మాజీ సైనికోద్యోగులు, స్థానికులను లక్ష్యంగా చేసుకుని జమ్ములో భారీ ఉగ్రదాడి జరగవచ్చని ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరికలు జారీ చేశాయి. లష్కరే తోయిబా సంస్థకు చెందిన ఒక స్థానిక ఉగ్రవాది, ఇద్దరు పాకిస్థానీ ఉగ్రవాదుల కదలికలను భద్రతా దళాలు బారాముల్లాలో గుర్తించాయి. ఈ ఉగ్రవాదులు దాడులకు హ్యాండ్ గ్రనేడ్లు, ఐఇడిలను ఉపయోగించే అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ యూనిట్లు పేర్కొంటున్నాయి. ఈ ఉగ్రవాద బృందం బారాముల్లాలోని ఛక్లూ గ్రామంలో తిరుగుతుండగా గుర్తించారు. మరోవైపు జమ్ము కాశ్మీర్ డిజిపి దిల్‌బాగ్ సింగ్ కూడా ఈ విషయాన్ని ధృవీకరించారు. పాకిస్థాన్‌కు చెందిన లష్కరే సంస్థకు అనుబంధంగా పనిచేస్తున్న ది రెసిస్టెన్స్ ఫ్రంట్ నుంచి ముప్పు పొంచి ఉందని తెలిపారు. పోలీసులను కూడా లక్ష్యంగా చేసుకోవచ్చని తెలుస్తోంది. దీంతోపాటు ప్రభుత్వంతో కలిసి అభివృద్ధి కార్యక్రమంలోపాల్గొనేవారిని కూడా ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకోవ్చని తెలుస్తోంది. దీంతో పాటు ప్రభుత్వంతో కలిసి అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేవారిని కూడా ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకోవచ్చు అని దిల్‌బాగ్ సింగ్ పేర్కొన్నారు. జమ్ము కశ్మీర్ పోలీసులు ఉగ్రవాదులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. జమ్ము కశ్మీర్‌లోని అవంతిపొరలో ఆత్మాహుతి ఉగ్రదాడిని ముందుగానే గుర్తించి అడ్డుకొన్నారు. భద్రతా దళాల క్యాంప్‌పై ఆత్మాహుతి దాడి చేసేందుకు లష్కరే తోయిబా ఉగ్రసంస్థ కమాండర్ ముక్తార్ భట్ ఓ విదేశీ ఉగ్రవాది, మరో స్థానిక ఉగ్రవాదితో కలిసి సిద్ధమయ్యాడు. భద్రతా దళాలు ముందస్తుగా దాడి చేసి ఈ కుట్రను భగ్నం చేశాయి. ఈ సందర్భంగా జరిగిన ఆపరేషన్‌లో భట్ సహా ముగ్గురు ఉగ్రవాదులు మృతి చెందారు. శ్రీనగర్‌లో మరో ఘటనలో ఓ ఉగ్రవాదిని అరెస్టు చేసి అతడి వద్ద నుంచి 10 కిలోల ఐఈడిని, రెండు హ్యాండ్ గ్రనేడ్లను భద్రతా దళాలు స్వాధీనం చేసుకొన్నాయి. ఐఈడిని భద్రతా దళాలు ధ్వంసం చేశాయి.



# స్టాలిన్‌తో బెంగాల్ సిఎం మమత భేటీ

### 2024 ఎన్నికల్లో ప్రాంతీయ పార్టీల కీలక పాత్రపై వ్యాఖ్య

**చెన్నై:** బెంగాల్ ముఖ్యమంత్రి, టిఎంసి అధినేత్రి మమతాబెనర్జీ బుధవారం తమిళనాడు సిఎం, డిఎంకె అధ్యక్షుడు ఎంకె స్టాలిన్‌తో భేటీ అయ్యారు. వీరిద్దరి మధ్యా 2024 లోక్‌సభ ఎన్నికల విషయంలో జాతీయ స్థాయిలో ప్రతిపక్షాలను కూడగట్టే దిశగా చర్చలు జరుగుతాయన్న ఊహాగానాల మధ్య వీరి భేటీ ప్రాధాన్యత కలిగి ఉన్నది. అయితే, తనకు స్టాలిన్ సోదరునిలాంటి వారని, తమ సమావేశం మర్యాదపూర్వకమైనదే నని భేటీ అనంతరం మమత అన్నారు. తమ సమావేశం సోదర, సోదరీమణుల మధ్య జరిగేలాంటిదేనని స్టాలిన్ కూడా సమర్థించారు. మమత ఆహ్వానంమేరకు బెంగాల్‌ను సందర్శించేందుకు స్టాలిన్ అంగీకరించారు.

బెంగాల్ గవర్నర్ ఇల గణేశన్ సోదరుడి జన్మదిన వేడుకలకు హాజరయ్యేందుకు మమత చెన్నై వెళ్లారు. అందులో భాగంగానే ఆమె స్టాలిన్‌ను మర్యాదపూర్వకంగా కలిసినట్లు భావిస్తున్నారు. అయితే, ఇద్దరు రాజకీయ నేతలు సమావేశమైన తర్వాత దేశ రాజకీయాల గురించి చర్చించడం సహజమేనన్న భావన మమత వ్యాఖ్యల్లో వెల్లడైంది. ఇది రాజకీయ సమావేశం కాకపోయినా ప్రాంతీయ పార్టీల గురించి చర్చించకుండా ఉండలేం. ప్రాంతీయ పార్టీలన్నీ ఐక్యంగా పని చేయగలవన్న విశ్వాసం తనకున్నదని మమత అన్నారు. 2024 ఎన్నికల్లో బిజెపికి వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధమవుతున్న ప్రాంతీయ పార్టీలతో కలుస్తారా అన్న ప్రశ్నకు మమత సమాధానమిస్తూ ప్రాంతీయ పార్టీలకు ఎంతో ప్రాధాన్యత ఉంటుందంటూ పరోక్ష సంకేతాలిచ్చారు. ఓవైపు తెలంగాణ సిఎం కేసీఆర్, బీహార్ సిఎం నితీశ్‌కుమార్ జాతీయస్థా యిలో బిజెపికి వ్యతిరేకంగా కూటమిని ఏర్పాటుచేసే దిశగా పలు రాజకీయ పక్షాలతో చర్చలు జరుపుతున్న నేపథ్యంలో మమత, స్టాలిన్‌ల భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది.



